క్లుప్తంగా

పిచ్చికుక్క స్వైర విహారం

కురిచేడు: స్థానిక పాత పోలీసుస్టేషన్ ప్రాంతంలో ఆదివారం పిచ్చికుక్క స్వైర విహారం చేసి పలువురిని గాయపరిచింది. పాత పోలీసు స్టేషను వెనుక వైపు నివసించే మామిడాల కోటయ్యను కరిచి గాయపరిచింది. మాంసం దుకాణాలు, చికెన్ దుకాణాల వద్ద కుక్కలు అధికంగా ఉంటూ ప్రజలను గాయపరుస్తున్నాయి. మహిళలు, చిన్నారులు బయట తిరగాలంటే భయపడుతున్నారు. పంచాయతీ అధికారులు కుక్కల అదుపునకు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

చెంచులకు అన్నదానం



చెంచులకు అన్నదానం చేస్తున్న శివ భక్తులు

యర్రగొండపాలెం: అరుణాచల శివసేనా సేవా సమితి ఆధ్వర్యంలో ఆదివారం చెంచులకు అన్నదానం చేశారు. మండలంలోని అల్లిపాలెం గూడెంలో 200 మంది చెంచులకు శివ భక్తుడు యర్రంరెడ్డి వెంకటేశ్వరరెడ్డి అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు. నారాయణ స్వరూప సాధు గురువుతో ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు ఆయన తెలిపారు.

మద్యం బాటిళ్లు సీజ్



మద్యం బాటిళ్లను చూపుతున్న సీఐ శ్రీనివాసరావు

కురిచేడు: మండల కేంద్రంలోని నరసింహులు అనే వ్యక్తి వద్ద 9 మద్యం బాటిళ్లు ఆదివారం సీజ్ చేసినట్లు ఎక్సైజ్ సీఐ కే శ్రీనివాసరావు తెలిపారు. అజ్ఞాత వ్యక్తి ఇచ్చిన సమాచారం మేరకు తన సిబ్బందితో దాడులు చేసినట్లు ఆయన తెలిపారు. గణతంత్ర దినోత్సవం సందర్భంగా మద్యం బాటిళ్ల విక్రయించకూడదనే నిబంధనను ఉల్లంఘించి బెల్టు షాపు నిర్వహిస్తున్న నరసింహులు ను అరెస్టు చేసినట్లు ఆయన తెలిపారు.

గంగాభవానికి ప్రత్యేక పూజలు



ప్రత్యేక అలంకరణలో గుంటి గంగ అమ్మవారు

తాళ్లూరు: మండలంలోని తూర్పు గంగవరం పంచాయతీ సోమవరప్పాడు గ్రామం పరిధిలో ప్రముఖ పుణ్యక్షేత్రంలో వేంచేసిన గంగాభవానికి అమ్మవారికి ఆదివారం ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ అర్చకులు విజయలక్ష్మి, బాలరాజు కామేశ్వర శర్మ, అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించి పూజలు చేశారు. ఆలయ ప్రాంగణంలో పొంగళ్లు పెట్టి అమ్మవారికి నైవేద్యంగా సమర్పించారు. ఆలయంలోని మల్లికార్జున స్వామి, నాగమ్మ తల్లి విగ్రహాలను పూజించారు. ఆలయ చైర్మన్ కే. గురుబ్రహ్మం, ఈవో గుంటపల్లి వాసు పర్యవేక్షించారు.

వీరుల త్యాగఫలమే సంపూర్ణ స్వాతంత్య్రం

- వాడవాడలా ఘనంగా గణతంత్ర దిన వేడుకలు

పెద్దదోర్నాల: సమరవీరుల పోరాట ఫలితమే మనం అనుభవిస్తున్న సంపూర్ణ స్వాతంత్య్రమని తహసీల్దార్ కిన్నెర శాంతి అన్నారు. భారత గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఆదివారం తహసీల్దార్ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొని జాతీయ జెండాను ఆవిష్కరించారు. పోలీస్‌స్టేషన్‌లో ఎస్సై మహేష్, మండల పరిషత్ కార్యాలయంలో సూపరింటెండెంట్ ప్రసూన, ఎమ్మార్సీ ప్రాంగణంలో ఎంఈఓ మస్తాన్‌నాయక్, మండల వ్యవసాయ కార్యాలయంలో ఏఓ జవహర్‌లాల్ నాయక్, ఫారెస్ట్ కార్యాలయంలో రేంజి అధికారి జీవన్‌కుమార్, సామాజిక ఆరోగ్య కేంద్రంలో సూపరింటెండెంట్ మహేశ్వరి, గ్రామ పంచాయతీ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శి శివ కోటేశ్వరరావు, వెలుగు కార్యాలయంలో ఏపీఎం పోలయ్య, ప్రభుత్వ డిగ్రీ కాలేజీలో ప్రిన్సిపాల్ సావిత్రి జాతీయ జెండాను ఆవిష్కరించారు. దీంతో పాటు మండలంలోని పలు పాఠశాలల్లో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆయాలు పాల్గొని జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆటల పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు.

ఘనంగా గణతంత్ర వేడుకలు

యర్రగొండపాలెం: ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలు, పాఠశాలల్లో ఆదివారం గణతంత్ర దిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. మండల రెవెన్యూ కార్యాలయంలో తహసీల్దార్ బాలకిషోర్, మండల పరిషత్ కార్యాలయం, విద్యావనరుల కార్యాలయాల్లో ఎంపీపీ దొంతా కిరణ్‌గౌడ్, ఎంపీడీవో వెంకటేశ్వర్లు, ప్రభుత్వ వైద్యశాలలో సూపరింటెండెంట్ డాక్టర్ యదిద్య, పోలీస్ స్టేషన్‌లో సీఐ సీహెచ్ ప్రభాకరరావు, ఎస్సై పి.చౌడయ్య, ఐసీడీఎస్ కార్యాలయంలో సీడీపీవో పద్మావతి, శాఖ గ్రంథాలయంలో కె.ఝాన్సీ, ఈద్గాలో మౌలానా హిదాయతుల్లా, పాలుట్ల గిరిజన గూడెంలోని సచివాలయంలో ఉద్యోగులు పతాకావిష్కరణ చేశారు. ఆయా కార్యక్రమాల్లో డీటీ మల్లికార్జున నాయుడు, ఎంఈవో పి.ఆంజనేయులు, ఏపీవోలు నాగేశ్వరరావు, ఎం.శైలజ పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీ కార్యాలయంలో..

స్థానిక వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో గణతంత్ర వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఎంపీపీ దొంతా కిరణ్‌గౌడ్ పతాకావిష్కరణ చేశారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ జిల్లా ఉపాధ్యక్షుడు ఒంగోలు మూర్తిరెడ్డి, మండల అధ్యక్షుడు కె.ఓబులరెడ్డి, జెడ్పీటీసీ చేదూరి విజయభాస్కర్, మండల పరిషత్ ఉపాధ్యక్షుడు ఎం.ఆదిశేషు, సెంట్రల్ బ్యాంక్ డైరెక్టర్ ఎం.బాలగురవయ్య, జెడ్పీ కో ఆప్షన్ సభ్యుడు సయ్యద్ షాబీర్ బాష, సచివాలయాల మండల కన్వీనర్ సయ్యద్ జబీవుల్లా, సర్పంచ్ ఆర్.అరుణాబాయి, రోషిరెడ్డి, కోటిరెడ్డి, ఏకుల మునలారెడ్డి, కాశీవిశ్వనాథ్, పెద్దకాపు వెంకటరెడ్డి, టి.రాంబాబు పాల్గొన్నారు.



వైపాలెం వైఎస్సార్ సీపీ కార్యాలయంలో జాతీయ పతాకావిష్కరణ చేస్తున్న నాయకులు

వాడవాడలా మువ్వన్నెల పతాకం రెపరెపలు

పుల్లలచెరువు: ప్రపంచంలోనే అతిపెద్ద, శక్తివంతమైన లిఖితపూర్వక భారత రాజ్యాంగం అమల్లోకి వచ్చిన దినమే గణతంత్ర దినోత్సవం అని పలువురు అధికారులు పేర్కొన్నారు. 76వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఆదివారం మండలంలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, అన్ని పాఠశాలల్లో జాతీయ పతాకాలను ఎగురవేశారు. ఎంపీడీవో కార్యాలయంలో ఏవో మరియదాసు, పోలీసుస్టేషన్ లో ఎస్సై సంపత్‌కుమార్, కేజీబీవీలో ప్రిన్సిపాల్ లిల్లీప్రకాశ్‌వాణి, జండాను ఎగురవేశారు. వివిధ పాఠశాలల్లో ఆటల పోటీలు నిర్వహించి విద్యార్థులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ఎంపీపీ వెంకటయ్య, ఎంపీటీసీలు రాములు, రాధాకృష్ణమూర్తి, నీటిసంఘం అధ్యక్షుడు కె.కుమార్, నాయకులు రఘు, సీపీఐ కార్యదర్శి గురునాథం పాల్గొన్నారు. పుల్లలచెరువుకు చెందిన మాజీ సైనికుడు దాసి వెంకటేశ్వర్లును పాఠశాలలో ఘనంగా సన్మానించారు.

పెద్దారవీడులో..

పెద్దారవీడు: గణతంత్ర దినోత్సవం సందర్భంగా పెద్దారవీడులో తహసీల్దార్, మండల ప్రజా పరిషత్, మండల విద్యాశాఖ కార్యాలయాల్లో, జెడ్పీహెచ్, ప్రాథమికోన్నత, ఎంపీపీ పాఠశాలు, గ్రంథాలయం, గ్రామ సచివాలయాలలో జాతీయ పతాకాన్ని ఆదివారం అధికారులు, హెచ్‌ఎంలు ఎగురవేశారు. పాఠశాలలో విద్యార్థులకు ఆటల పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో తహసీల్దార్ శైలేంద్ర కుమార్, ఎంపీడీఓ జాన్‌సుందరం, ఎంఈఓ పీ శ్రీనివాసులు, గ్రంథపాలకుడు వై వెంకటేశ్వరరెడ్డి, సర్పంచులు, ప్రధానోపాధ్యాయులు, హెచ్‌ఎంలు పాల్గొన్నారు.

త్రిపురాంతకంలో..

త్రిపురాంతకం: మండలంలో ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, ప్రభుత్వ కార్యాలయాల్లో గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఆయా శాఖల అధికారులు త్రివర్ణ పతాకాన్ని ఆదివారం ఎగుర వేశారు. తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ శ్రీనివాస్, ఎంపీడీఓ కార్యాలయంలో ఏఓ సాంబశివరావు, వ్యవసాయశాఖ కార్యాలయంలో వ్యవసాయాధికారి నీరజ, విద్యాశాఖ కార్యాలయంలో ఎంఈఓ తులసిమల్లి కార్జుననాయక్, రాజశేఖరరెడ్డి, పోలీస్ స్టేషన్‌లో సీ అసాన్, ఎస్ఐ శివబసవరాజు ఆవిష్కరించారు. పాఠశాలలో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.

ఘనంగా గణతంత్ర వేడుకలు

దర్శి: దర్శి నియోజకవర్గంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని వైఎస్సార్ సీపీ నియోజకవర్గ కార్యాలయంలో కౌన్సిలర్ ఆవుల జ్యోతి జాతీయ జెండా ఆవిష్కరించారు. జెండా వందనం చేసి అందరికీ మిఠాయిలు పంచిపెట్టారు. కార్యక్రమంలో ఎంపీడీసీ సంఘం జిల్లా అధ్యక్షుడు బండి గోపాల్‌రెడ్డి, కౌన్సిలర్ తుళ్లూరి బాబురావు, మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్లు కేవీరెడ్డి, షేక్ షకీలా అమీన్ భాషా, నియోజకవర్గ యూత్ అధ్యక్షులు ఇరుగుల శ్రీనివాసరెడ్డి, వైఎస్సార్ ట్రేడ్ యూనియన్ అధ్యక్షుడు బొమ్మిరెడ్డి లక్ష్మీ రెడ్డి, నాయకులు పానుగంటి కోటేశ్వరరావు,కుందురు నరశింహారెడ్డి, రవీంద్రారెడ్డి, ఉడుముల వెంకటరెడ్డి, కొడవటి జాన్, దామెర్ల రామ్మోహన్, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

సీనియర్ సివిల్ జడ్జ్ కోర్టులో జడ్జి ఎస్.శివశంకరరెడ్డి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. గణతంత్ర దినోత్సవ ప్రాముఖ్యతను వివరించారు. గాంధీ, న్యాయదేవతల విగ్రహాలకు పూలమాలలు వేశారు. కార్యక్రమంలో న్యాయవాదులు పాల్గొన్నారు. పట్టణంలోని భాష్యం స్కూల్లో సీనియర్ సివిల్ జడ్జ్ ఎస్.శివశంకరరెడ్డి జాతీయ జండాను ఎగురవేశారు.

కొత్తపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో హెచ్‌ఎం కిరణ్‌కుమార్, కట్టశింగన్నపాలెం ప్రాథమిక పాఠశాలలో హెచ్‌ఎం సుధాకర్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. దర్శిలో పలు పాఠశాలల విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. స్థానిక కృషి విజ్ఞాన కేంద్రంలో సమన్వయకర్త డాక్టర్ జి.రమేష్ అధ్యక్షతన గణతంత్ర వేడుకలు నిర్వహించారు. పట్టణంలోని ఎంపీడీఓ, రెవెన్యూ, పోలీస్‌స్టేషన్, సీఐ కార్యాలయం, డీఎస్పీ కార్యాలయం, నగర పంచాయతీ కార్యాలయాల్లో అధికారులు జాతీయ పతాకాలు ఆవిష్కరించారు.

రెపరెపలాడిన త్రివర్ణ పతాకం



దర్శి వైఎస్సార్ సీపీ కార్యాలయంలో జాతీయ జెండా ఆవిష్కరిస్తున్న కౌన్సిలర్ జ్యోతి

దొనకొండ: మండలంలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాలు, పాఠశాలల్లో త్రివర్ణ పతాకం రెపరెపలాడింది. రెవెన్యూ కార్యాలయంలో తహసీల్దార్ బి.రమాదేవి, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ బొరిగొర్ల ఉషామురళి, ఎంపీడీఓ ఎం.శ్రీదేవి, పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ కొంగలేటి గ్రేస్ దేవానంద్, కార్యదర్శి కృష్ణమూర్తి, కస్తూర్బా గురుకుల పాఠశాలలో ప్రత్యేకాధికారి మమత, రైల్వే పింఛనర్స్ అసోసియేషన్ కార్యాలయంలో కార్యదర్శి బి.జయరావు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఆయా కార్యక్రమాల్లో ఎంఈఓ 2 షేక్.అమీర్‌బాషా, డిప్యూటీ తహసీల్దార్ కేవీ నాగార్జునరెడ్డి, ఆర్ఐ రామారావు, లైసెన్స్‌డ్ సర్వేయర్ సీహెచ్.వెంకట్రావు, ఏఓ ఎస్.లక్ష్మీనారాయణ, ఈఓఆర్డీ షఫీ, వీఆర్‌ఓలు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

తాళ్లూరు: స్థానిక వీకే ప్రభుత్వ పాఠశాలలో హెచ్‌ఎం ఎస్.శేషగిరిరావు జెండా వందనం చేశారు. ఎస్‌ఎంసీ చైర్మన్ అనపర్తి సత్యవర్ధన్‌రావు చేతుల మీదుగా ఆటల పోటీల విజేతలకు బహుమతులు అందజేశారు. తూర్పు గంగవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో హెచ్‌ఎం అరుణ కుమారి జెండా వందనం చేశారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థి విద్యార్థులకు డెక్కన్ క్లబ్ పెయింటింగ్ వాటర్ ప్రూఫింగ్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ స్థాపకుడు మస్తాన్ వలి, శేషగిరిరావు సోదరుడి చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. పాఠశాలకు అవసరమైన ప్రింటింగ్ మిషన్ బహూకరించారు.

కురిచేడు: గణతంత్ర దినోత్సవం సందర్భంగా మండలంలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలల్లో అధికారులు, ప్రధానోపాధ్యాయులు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారి ప్రవీణ్, పంచాయతీ కార్యాలయంలో చాంద్‌బీ జెండా ఆవిష్కరించి, గణతంత్ర దినోత్సవ ప్రాధాన్యతను వివరించారు. చిన్నారులకు మిఠాయిలు పంపిణీ చేశారు.



పెద్దారవీడులో తహసీల్దార్ కార్యాలయంలో జెండా ఎగురవేసిన తహసీల్దార్ శైలేంద్రకుమార్



పెద్దదోర్నాల తహసీల్దార్ కార్యాలయంలో జెండా వందనం చేస్తున్న తహసీల్దార్



వైపాలెం తహసీల్దార్ కార్యాలయంలో పతాకావిష్కరణ చేస్తున్న తహసీల్దార్ బాలకిషోర్



పుల్లలచెరువులో మాజీ సైనికుడిని సన్మానిస్తున్న ఎస్ఐ, ప్రజాప్రతినిధులు



దొనకొండలో జెండా ఆవిష్కరిస్తున్న తహసీల్దార్



దర్శి : జాతీయ పతాకాన్ని ఆవిష్కరిస్తున్న సీనియర్ సివిల్ జడ్జ్ శివశంకర్‌రెడ్డి



తూర్పుగంగవరం హైస్కూల్లో బహుమతులు అందజేస్తున్న పారిశ్రామికవేత్త మస్తాన్ వలి



దర్శి కృషి విజ్ఞాన కేంద్రంలో జెండా వందనం చేస్తున్న శాస్త్రవేత్తలు



కురిచేడు పీహెచ్‌సీలో జాతీయ జెండా ఆవిష్కరిస్తున్న డాక్టర్ ప్రవీణ్

ఉత్తమ సేవకులకు అవార్డులు



అవార్డు అందుకుంటున్న ఎంవీఐ రవికుమార్



ప్రశంసపత్రం అందుకుంటున్న ఎస్సై శివ



అవార్డు అందుకుంటున్న కానిస్టేబుల్ బ్రహ్మనాయుడు

సాక్షి నెట్‌వర్క్: విధినిర్వహణలో ఉత్తమ సేవలు అందించిన అధికారులు, సిబ్బందికి కలెక్టర్ తమీమ్ అన్సారియా, ఎస్పీ ఏఆర్ దామోదర్‌లు రిపబ్లిక్ డే వేడుకల సందర్భంగా ఆదివారం ఒంగోలులోని పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో అవార్డులు అందజేశారు. యర్రగొండపాలెం సీఐ సీహెచ్ ప్రభాకరరావు, వైపాలెం మండల రెవెన్యూ కార్యాలయ సీనియర్ అసిస్టెంట్ గోపాలుని లక్ష్మీ ప్రసాద్, ఉత్తమ పశువైద్యాధికారిగా పెద్దారవీడు మండలం నుంచి డాక్టర్ ఎం.బాలునాయక్, పెద్దదోర్నాల మండలం నుంచి ఎంపీడీవో నాసర్‌రెడ్డి, మండల సర్వేయర్ సురేష్, కానిస్టేబుల్ నాసరయ్య, వెలుగు కార్యాలయ అకౌంటెంట్ మల్లీశ్వరి, బెస్ట్ ఈఎంటీ అవార్డును దొనకొండకు చెందిన పులుకూరి వెలుగొండయ్య, తాళ్లూరు మండలం నుంచి సీఎస్ బెస్ట్ కానిస్టేబుల్‌గా దారా బ్రహ్మనాయుడు, కురిచేడు మండలం నుంచి ఉత్తమ ఎస్సైగా ఎం.శివ, కానిస్టేబుల్‌గా పీ సునీల్ రత్నకుమార్, దర్శి మండలం నుంచి ఉత్తమ ఎంవీఐగా రవికుమార్, ఉత్తమ తహసీల్దార్‌గా శ్రావణ్ కుమార్ అవార్డు అందుకున్నారు. అవార్డులు అందుకున్న వారికి ఆయా కార్యాలయాల సిబ్బంది, ప్రజాప్రతినిధులు అభినందనలు తెలిపారు.



బెస్ట్ ఈఎంటీగా ప్రశంస పత్రం అందుకుంటున్న వెలుగొండయ్య



అవార్డు అందుకుంటున్న తహసీల్దార్ శ్రావణ్‌కుమార్



ప్రశంసపత్రం అందుకుంటున్న కానిస్టేబుల్ సునీల్ రత్నకుమార్



అవార్డు అందుకుంటున్న పెద్దదోర్నాల ఎంపీడీఓ నాసర్‌రెడ్డి ,అవార్డు అందుకుంటున్న సీనియర్ అసిస్టెంట్ లక్ష్మీప్రసాద్



ప్రశంస పత్రం అందుకుంటున్న పెద్దారవీడు డాక్టర్ బాలునాయక్

రైతు వ్యతిరేక విధానాలు విడనాడాలి

యర్రగొండపాలెం: కేంద్ర ప్రభుత్వం రైతు వ్యతిరేక విధానాలను విడనాడాలని ఏపీ రైతు సంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు దేవండ్ల శ్రీనివాస్ డిమాండ్ చేశారు. ఆదివారం రైతు సంఘం చేపట్టిన బైక్ ర్యాలీని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రం రైతు, కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలకు పాల్పడుతోందని, ఈ విధానాలను వ్యతిరేకించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని అన్నారు. రైతులు పండించే అన్ని పంటలకు మద్దతు ధర కల్పించాలని, ఏప్రిల్ నెల నుంచి అమలులోకి వస్తున్న నాలుగు లేబర్ కోడ్‌లను వెంటనే రద్దు చేయాలని, వ్యవసాయ మార్కెట్లను నిర్వీర్యం చేసే నేషనల్ ఫ్రేమ్ వర్క్ పాలసీని వెనక్కు తీసుకోవాలని, వ్యవసాయ రంగంలోకి కార్పొరేట్ కంపెనీల చొరబాటుకు అవకాశం ఇచ్చే డిజిటల్ అగ్రిమిషన్ విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఉపాధి హామీ పథకాన్ని బలపరచాలని, రోజు వేతనం రూ.600 ఇవ్వాలని, 2 వందల పనిదినాలను అమలు పరచాలని ఆయన డిమాండ్ చేశారు. కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు టీసీహెచ్ చెన్నయ్య, మన్నె సాంబశివరావు, బాణాల రామయ్య, కృష్ణగౌడ్, ఆవుల యోగయ్య, వై.వెంకటశివయ్య పాల్గొన్నారు.



బైక్ ర్యాలీని ప్రారంభిస్తున్న రైతు సంఘం నాయకుడు శ్రీనివాస్

రోడ్డు ప్రమాదంలో ఒకరికి గాయాలు



ప్రభుత్వ వైద్యశాలలో చికిత్స పొందుతున్న వెంకటేశ్వర్లు నాయక్

యర్రగొండపాలెం: మోటారు బైక్ అదుపు తప్పి బోల్తాపడిన సంఘటనలో ఆదివారం ఒకరికి తీవ్ర గాయాలయ్యాయి. మండలంలోని మెట్టబోడు తండాకు చెందిన వెంకటేశ్వర్లు నాయక్ తన పనుల నిమిత్తం మోటారు బైక్‌పై యర్రగొండపాలెం వచ్చి తిరిగి స్వగ్రామం వెళ్తున్న సమయంలో పిల్లికుంట తండా వద్ద బైక్ అదుపుతప్పి బోల్తాపడింది. ఈ సంఘటనలో ఆయనకు తీవ్ర గాయాలయ్యాయి. సంఘటన సమాచారం అందుకున్న 108 సిబ్బంది హుటాహుటిన ఆయనను స్థానిక ప్రభుత్వ వైద్యశాలలో చేర్పించారు. అతని పరిస్థితి ఆందోళనకరంగా ఉండటంతో మెరుగైన వైద్యం కోసం ఒంగోలుకు తరలించారు.